# అభివృద్ధికి మద్దతుగా బీఆర్‌ఎస్‌లో చేరికలు



వివిధ పార్టీల నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి
- చీకటిగూడేనికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

కేతేపల్లి, అక్టోబర్ 25 : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి మద్దతుగానే వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు జరుగుతున్నాయని ఎంపీ బడుగుల లింగయ్యాయాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని చీకటిగూడేనికి చెందిన 50 మంది వివిధ పార్టీల నుంచి నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు నిరంతర ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రిదే అని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, నూతనంగా ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని సూచించారు. గడపగడపకూ తిరుగుతూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ గెలుపు కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు సమష్టిగా కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎగ్గడి సత్యనారాయణ, బుద్దె గణేశ్, కోట కాంతారావు, బుద్దె శ్రీనివాస్, బుర్రి రాఘవేందర్‌రావు, ఆల్దాసు సతీశ్ తదితరులు ఉన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు నల్లపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ దాచేపల్లి నర్మదానాగేశ్వర్‌రావు, నాయకులు కోట పూర్ణచందర్‌రావు, కోట సంపత్, నర్సయ్య పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న నల్లగొండ జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

# అభివృద్ధి చేసే పార్టీని ఆశీర్వదించండి

- జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి
- నక్కలపల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరిక

నార్కట్‌పల్లి, అక్టోబర్ 25 : అభివృద్ధి చేసే పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుండడంతోనే బీఆర్‌ఎస్‌లో భారీగా చేరుతున్నారని పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నక్కలపల్లికి చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేసే అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈద మాధవీనర్సింహ, చీనేటి సత్తయ్య, శ్రీపతి సైదులు, బాషపాక రవికుమార్, గద్దపాటి సైదులు, గుత్తా కరుణాకర్‌రెడ్డి, విష్ణుమూర్తి, డెంకల సత్తయ్య, భిక్షమయ్య, యాదయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# సకల జనుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- కాంగ్రెస్ నుంచి పెద్దఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరికలు



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, అక్టోబర్ 25 : సకల జనుల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 1450 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందినవారు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే మిర్యాలగూడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అంతా కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, సర్పంచ్‌లు యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఎంపీటీసీ యాతం కళింగారెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నిమ్మల నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు చొక్కారావు, నాయకులు సోములు, శ్రీను పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరికలు

- దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్



కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి, అక్టోంబర్ 25 : అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం గుడిపల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నుంచి భారీగా బీఆర్‌ఎస్‌లో చేరారు. మాదాపురానికి చెందిన 20 మంది, భీమనపల్లికి చెందిన 30 కుటుంబాలు, ఘనపురానికి చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీలో మరిన్ని చేరికలు ఉండనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్, శ్రీకాంత్, ముత్యంరావు, పరమేశ్, జగన్, గుర్వయ్య పాల్గొన్నారు.

# జనంలోనే ఉన్నా.. జనం కోసమే పని చేస్తున్నా

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బీఆర్‌ఎస్‌లో 95 కాంగ్రెస్ కుటుంబాల చేరిక



కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 25 : హుజూర్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్ తగిలింది. పట్టణంలోని 27వ వార్డుకు చెందిన పూసలబజార్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 95 కుటుంబాలకు చెందిన 400 మంది ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి జనంలోనే ఉంటున్నానని, జనం కోసమే పని చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధిని చూసే పెద్ద ఎత్తున బీఆర్‌ఎస్‌లో చేరడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోనే ఉన్నానని, నాపై నమ్మకం ఉంచి మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో తెప్పని రాములు, మట్టపల్లి, గురుమూర్తి, నాయిని శ్రీనివాస్‌రావు, తోట చిన్న సుబ్బారావుతోపాటు వారి అనుచరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్ యరగాని గురవయ్య, కొమ్ము శ్రీను, హుజూర్‌నగర్ పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, ఎంపీటీసీ చీకూరి రాజారావు, మైనార్టీ నాయకుడు షఫీ, నాయకులు సాయిరాం, ప్రదీప్, రాంబాబు, సైదులు, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని కీతవారిగూడెం మాజీ సర్పంచ్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్‌యాదవ్ ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



బీజేపీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 26 : సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి 20 కుటుంబాలు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తునన్నారని తెలిపారు. మునుగోడులో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదవరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గంగదేవి సత్తయ్య, నాయకులు పగిళ్ల శ్రీకాంత్, ఏర్పుల సైదులు, రాజు పాల్గొన్నారు.